# ఐదేండ్లు సేవకుడిలా పనిచేస్తా

- కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి
- బీఆర్ఎస్ అంటే ప్రజలకు భరోసా
- కాంగ్రెస్, బీజేపీ అంటేనే దగా, మోసం
- బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- పలు గ్రామాల్లో ప్రచారం

రేగొండ, నవంబర్ 13 : తనకు ఓటు వేసి గెలిపిస్తే ఐదేండ్ల పాటు ప్రజలకు సేవకుడిలా పనిచేస్తానని, నియోజకవర్గ ప్రజల కాలికి ముల్లు అంటకుండా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్యతో కలిసి పొనగల్లు, మడుపల్లి, లింగాల, పోచంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం, రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పని చేసిందన్నారు. తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేసుకుంటున్నాం, ఎలాంటి పథకాలు అమలవుతున్నాయి, రానున్న ఐదేండ్లలో ఏం చేయబోతున్నాం అనే విషయాలని కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిందని, ఇతర రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిపిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒక భరోసా అని, కాంగ్రెస్, బీజేపీ అంటే దగా, మోసం అని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించాలంటే మూడోసారి కేసీఆర్ సీఎం కావాలన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పనిచేసే వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. ప్రజా సేవే లక్ష్యమని, తన కుటుంబ సభ్యులంతా సేవ చేస్తున్నారన్నారు. జీఎంఆర్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు డ్రైవింగ్ లైసెన్సులు, రోగులకు ఉచిత భోజనం, విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పించామని, పనిచేసే వారిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మోడెం ఉమేశ్‌గౌడ్, రేగొండ మండల ఎన్నికల ఇన్‌చార్జి గండ్ర అభిలాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇంగె మహేందర్, జిల్లా కోఆప్షన్ మెంబర్ రహీం, మండలాధ్యక్షుడు అంకం రాజేందర్, గంపల సుమలత, కుసుంబ రంజిత్ కుమార్, గంగుల రమణారెడ్డి, ఎంపీటీసీ కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, అయిలి శ్రీధర్‌గౌడ్, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, కొల్లూరి రాజేశ్వర్‌రావు, మైస భిక్షపతి, కోలెపాక భిక్షపతి, గంజి రజినీకాంత్, పబ్బ శ్రీనివాస్‌గౌడ్, పేరాల ప్రశాంత్‌రావు, గుర్రం తిరుపతిగౌడ్, గంపల లింగయ్య, కోడెపాక మొగిలి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారానికి వచ్చిన గండ్ర వెంకటరమణారెడ్డికి బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ

## ప్రజాదరణ పొందిన పార్టీ బీఆర్ఎస్

### రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి

### కాంగ్రెస్ నుంచి 100 మంది యూత్ నాయకుల చేరిక

కృష్ణకాలనీ, నవంబర్ 13 : అంతులేని ప్రజాదరణ పొందిన పార్టీ బీఆర్ఎస్ అని రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకుడు భవానీ శంకర్ ఆధ్వర్యంలో సుభాష్ కాలనీ నుంచి 100 మంది యూత్ నాయకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గౌతంరెడ్డి బీఆర్ఎస్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పేదల సంక్షేమ పార్టీ అని, అన్ని వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించారన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోకు ఆకర్షితులై ప్రతిరోజు వందల మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం కుమార్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, బుర్ర రాజుగౌడ్, అల్లూరి కుమార్, సింగనవేణి చిరంజీవి యాదవ్, ఓదెలు, కట్ల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన వారితో గండ్ర గౌతంరెడ్డి

## కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడిగా రాజుగౌడ్




కృష్ణకాలనీ, నవంబర్ 13 : కేసీఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ అమీర్ భాయ్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా కాశీంపల్లికి చెందిన పులి రాజుగౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించిన ఉపేందర్‌రెడ్డికి, సహకరించిన రాష్ట్ర కమిటీ మెంబర్ వడ్లకొండ శ్రీకాంత్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం సైనికుడిలా పని చేస్తానన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన వారితో పొలుసాని లక్ష్మీ నరసింహారావు

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

### ఏఎంసీ చైర్మన్ పోలుసాని

గణపురం, నవంబర్ 13 : భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై ప్రతిరోజూ బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీ నరసింహారావు అన్నారు. బీఆర్ఎస్ యూత్ నాయకుడు గడ్డం సురేశ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రానికి చెందిన 25 చెంచు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ నాయకులు మండలంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకున్నారని, వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బోయం యాదగిరి, గడ్డం నరసింహ, పూల సమ్మయ్య, బోయం రమేశ్, బోయం మహేశ్, గడ్డం జంపయ్య, పూల జగ్గయ్య, పూల సారయ్య, తిరుపతి, మహేశ్, గడ్డం యాకుబ్, రాజయ్య, సమ్మయ్య, బాలనర్సు, మారయ్య, పూల సమ్మయ్య, బాబు, లక్ష్మణ్, శంకర్, శ్యాం, సుక్కయ్య ఉన్నారు. కార్యక్రమంలో మోత కరుణాకర్‌రెడ్డి, నారగాని దేవేందర్ గౌడ్, మోటపోతుల శివశంకర్ గౌడ్, రవీందర్ రెడ్డి, శ్రీను, చింటు, స్వామి, సామ్యూల్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం

- మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు కరీం
- ఊరూరా మార్మోగుతున్న ప్రచారం
- ఇంటింటికీ తిరుగుతున్న శ్రేణులు
- గండ్రను గెలిపించాలని విజ్ఞప్తి

కృష్ణకాలనీ, నవంబర్ 13 : బీఆర్ఎస్‌తోనే మైనార్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని ఆ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎండీ కరీం అన్నారు. భూపాలపల్లి మండలంలోని నాగారం, రాంపూర్, కమలాపూర్ గ్రామాల్లో ముస్లింలతో సమావేశం నిర్వహించి, మైనార్టీల ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ముస్లింలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత సీఎం కేసీఆర్ మైనార్టీల అభివృద్ధే లక్ష్యంగా అనేక పథకాలు అమలుచేశారని, తామంతా బీఆర్ఎస్ వెంటే ఉంటామని, గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ యాకుబ్, ఎస్కే సాదిక్ పాషా, ఎండీ అష్రఫ్ అలీ, అబ్దుల్ అజీమ్, చాంద్‌పాషా, ఇమ్రాన్, పాషా, యూసుఫ్, నౌషీల్, షబానా, తహెమూర్, అన్వర్, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.


కృష్ణకాలనీ : నాగారంలో ముస్లింల ప్రచారం

**గొర్లవీడులో..**

బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును కోరుతూ మాజీ పీఏసీఎస్ చైర్మన్ మండల విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో గొర్లవీడులో ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పింగిళి రవీందర్ రెడ్డి, నలిమెల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

**రేగొండలో..**

రేగొండ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మండలాధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో కేంద్రంతో పాటు దమ్మన్నపేట, రంగయ్యపల్లె, రాయపల్లె, రేపాక, సుల్తాన్‌పూర్, గోరికొత్తపల్లి, గాంధీనగర్ గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రేగొండ మండల కేంద్రంలో జిల్లా నాయకుడు మోడెం ఉమేశ్ గౌడ్ పాల్గొన్నారు. ప్రచారాల్లో పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, ఎంపీటీసీ మైస సుమలత, భిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, గోగుల అశోక్‌రెడ్డి, గంజి రజినీకాంత్, మడగాని సురేశ్, గుంటోజు కిషన్, పత్తి బిచ్చిరెడ్డి, అంబాల చందు తదితరులు పాల్గొన్నారు.

**ఆలయంలో పూజలు**

శాయంపేట : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి మరోసారి విజయం సాధించాలని మండలంలోని మైలారం శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వైస్‌చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గండ్ర మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రి వర్గంలో స్థానం పొందాలని పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిపాల్, మసికె సుమన్, పృథ్వీందర్‌రెడ్డి, సందీప్, బత్తిని తిరుపతి, మోతె సమ్మయ్య, ప్రవీణ్‌రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల : మండలంలోని అన్ని గ్రామాల్లో గులాబీ కార్యకర్తలు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరిస్తున్నారు. మండల కేంద్రంలో యూత్ నాయకులు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో యూత్ నాయకులు కట్కూరి రాజేందర్, నేపాలి రాకేశ్, రాజేశ్, బైరం శివ, గుండ వెంకటేశ్, ముడితనపల్లి రాజు, ఉయ్యాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


కృష్ణకాలనీ : గొర్లవీడులో బీఆర్ఎస్ ప్రచారం


రేగొండ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


శాయంపేట : పూజలు చేస్తున్న నాయకులు